క్లుప్తంగా

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి



పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ వేణు

ఓదెల: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ డి.వేణు ఆదేశించారు. మండలంలోని కొలనూర్ గ్రామంలో శనివారం ఆయన కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని రైతులను అడిగి తెలుసుకున్నారు. కాంటా పెట్టిన ధాన్యం ఎప్పటికప్పుడు గోదాములకు తరలించాలన్నారు. తహసీల్దార్ కె.యాకన్న, ఏవో భాస్కర్, ఏఈవోలు పాల్గొన్నారు.

తారురోడ్లకు మరమ్మతు



ఓదెల: మండలంలో గుంతలు పడ్డ తారు రోడ్లకు మరమ్మతు చేశారు. మండలంలోని కొలనూర్ నుంచి హరిపురం మీదుగా ఓదెల వరకు ఉన్న తారురోడ్లకు ఆర్‌అండ్‌బీ శాఖాధికారులు శనివారం మరమ్మతు చేయించారు. ధ్వంసమైన రోడ్ల దుస్థితి గురించి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఆదేశాల మేరకు రోడ్ల మరమ్మతు చేపట్టారు.

గోపాష్టమి పూజలు



గోపూజలో పాల్గొన్న భక్తులు

పెద్దపల్లిరూరల్: పట్టణంలో శనివారం గోపాష్టమి సందర్భంగా గోవులను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. గోసంతతిని పూజిస్తూ వాటి పెంపుదలకు పాటుపడాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి నాగుల మల్యాల సత్యం కోరారు. ఐదేళ్ల వయస్సులో బలరాముడు గోవులను పాలించే గోపాలుడుగా తొలిసారి బయల్దేరిన రోజును గోపాష్టమిగా పాటిస్తూ గోవులను పూజించాలన్నారు. గోవులను జాతీయ ప్రాణిగా ప్రకటించాలని పాలకులకు విజ్ఞప్తి చేశారు. ప్రఖండ అధ్యక్షులు బత్తుల విజయ్, ఆసరి రమేశ్, మురళీమోహన్, వెంకటేశ్వర్లు, తారబాయి ఠాకూర్, బొమ్మకంటి రవి ఉన్నారు.

ఏఎంసీ చైర్మన్‌కు సన్మానం



సన్మానిస్తున్న నాగమల్ల శ్రీనివాస్

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డిని శనివారం వావిలాల ఖాదీ ప్రతిష్టాన్ సూపరింటెండెంట్ నామల్ల శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి ఖాదీ చేనేత వస్త్రాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మోకుదెబ్బ గౌడసంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కె వీరస్వామి గౌడ్, బోయిని నర్సయ్య ఉన్నారు.

అమరుల ఆశయ సాధనకు కృషి

జ్యోతినగర్: భూమి కోసం, భుక్తి కోసం, దేశ విముక్తి కోసం ప్రతిఘటనలో అమరులైన వారిని స్మరిస్తూ పనిచేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ అన్నారు. ఎన్టీపీసీ ఆటోనగర్‌లోని యూనియన్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన అమరవీరుల వారోత్సవాల్లో ఆయన మాట్లాడారు. తొలుత అమరవీరులకు నివాళి అర్పించారు. నూతన ప్రజాస్వామిక విప్లవమే లక్ష్యంగా పనిచేస్తున్న తమ సంఘం అర్ధవలస, అర్ధ భూస్వామ్య వ్యవస్థను కూకటివేళ్లతో కూల్చివేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు. నాయకులు రాంప్రసాద్, తోకల రమేశ్, గుమ్మడి వెంకన్న, చంద్రయ్య, శంకర్, వైకుంఠం, లక్ష్మణ్, రాయమల్లు, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఓదెల ఐకేపీ సెంటర్ సందర్శన

ఓదెల: గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మిన రైతులు రశీదు పొందాలని పెద్దపల్లి మార్కెటింగ్ ఆఫీసర్ ఎండీ మూపాసిర్ అహ్మద్ సూచించారు. ఓదెలలోని సొసైటీ ఆధ్వర్యంధ్వేర్పాటు చేసిన సెంటర్‌ను శనివారం ఆయన సందర్శించారు. పొత్కపల్లి సింగిల్‌విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, సీఈవో గోళి అంజిరెడ్డి పాల్గొన్నారు.

తప్పుల్లేకుండా సమగ్ర సర్వే చేపట్టాలి



జూలపల్లి: సర్వే పరిశీలిస్తున్న ఆర్డీవో బి.గంగయ్య



సుల్తానాబాద్: తనిఖీలో చేస్తున్న తహసీల్దార్



మంథని: సర్వే పరిశీలిస్తున్న ఆర్డీవో సురేశ్

- పెద్దపల్లి ఆర్డీవో బి.గంగయ్య, మంథని ఆర్డీవో సురేశ్
- సర్వేను తనిఖీ చేసిన అధికారులు

రామగిరి: సమగ్ర కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలని మంథని ఆర్డీవో కాశబోయిన సురేశ్ ఆదేశించారు. మండలంలోని రత్నాపూర్‌లో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను శనివారం ఆయన పరిశీలించారు. తహసీల్దార్ రాంచందర్‌రావు, ఏపీఎం స్వరూపరాణి, ఆర్ఐ నిహారిక, కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు.

మంథని: సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుటుంబ సర్వే మొదటి రోజు సాఫీగా సాగింది. శనివారం మంథని మున్సిపల్ పరిధిలోని 13 వార్డులు, మంథని మండలంలోని 35 గ్రామపంచాయతీల్లో సమాచారం సేకరించారు. మండలంలోని చిల్లపల్లి గ్రామాల్లో మంథని ఆర్డీవో సురేశ్, తహసీల్దార్ రాజయ్య, మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఎంపీడీవో పూర్ణచందర్ పర్యవేక్షించారు.

సర్వే పరిశీలన

జూలపల్లి: మండలంలోని అబ్బాపూర్‌లో నిర్వహిస్తున్న సమగ్ర సర్వేను పెద్దపల్లి ఆర్డీవో బి.గంగయ్య పరిశీలించారు. తహసీల్దారు స్వర్ణ, ఎంపీడీవో పద్మజ ఉన్నారు.

సమగ్ర సర్వే విజయవంతం చేయాలి

సుల్తానాబాద్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను విజయవంతం చేయాలని తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి సూచించారు. పట్టణంలోని స్వప్నకాలనీలో జరుగుతున్న సర్వేను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మున్సిపల్ మేనేజర్ అలీమొద్దీన్, మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి, వైస్ చైర్మన్ బిరుదు సమత, మున్సిపల్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

జూలపల్లి: మండల కేంద్రంతో పాటు 13 గ్రామ పంచాయతీల్లో సర్వే ప్రారంభించారు. జూలపల్లిలో తహసీల్దారు స్వర్ణ, ఎంపీడీవో పద్మజ, పెద్దాపూర్‌లో ఎంపీవో అనిల్‌రెడ్డి, ఏఎస్‌వో ప్రకాశ్‌రెడ్డి సర్వే సరళిని పరిశీలించారు. ఏవో ప్రత్యూష, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివప్రసాద్, ఎస్ఏ వాణిశ్రీ, ఉన్నారు.

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని 16 గ్రామాల్లో కులగణన సంపూర్ణంగా జరిగినట్లు ఎంపీడీవో ఎంఏ.అలీం పేర్కొన్నారు. సర్వేలో ఏపీవో టి.రమేశ్, గిర్దావర్ ఎస్.శ్రీమాన్, ఏఈవో ఎస్.హరీశ్, ఎంపీవో బి.వేణుమాధవ్, సీడీపీవో అలేఖ్య పటేల్, గిర్దావర్ శ్రీధర్, ఏఈవో రమేశ్ ఉన్నారు.

ఓదెల: మండలంలో శనివారం 10మంది సూపర్‌వైజర్లు 220మంది ఎన్యుమరేటర్లు సర్వే ముమ్మరం చేశారు. సర్వేను తహసీల్దార్ యాకన్న, ఎంపీడీవో జి.తిరుపతి పర్యవేక్షించారు.

ఎలిగేడు: ముప్పిరితోట, ధూళికట్ట గ్రామాల్లో సందర్శించిన డీఎల్‌పీవో వేణుగోపాల్ సర్వే తీరును పరిశీలించారు. ఎంపీడీవో భాస్కర్‌రావు, కార్యదర్శులు, సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: రామగిరి మండలం సుందిళ్లలో కార్యదర్శి రమేశ్, ఉపాధ్యాయులు సర్వేను ప్రారంభించారు.

పాలకుర్తి: మండల కేంద్రంలో జరుగుతున్న సర్వేను పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, గుడిపల్లిలో తహసీల్దార్ జ్యోతి, కన్నాలలో ఎంపీడీవో శశికళ పరిశీలించారు.

ముత్తారం: మండలంలోని ముత్తారం, కేశనపల్లి, ఓడేడ్, అడవిశ్రీరాంపూర్‌లో మండల స్పెషల్ ఆఫీసర్ రవీందర్, ఎంపీడీవో సురేశ్ సర్వే పనితీరును పరిశీలించారు.

రామగిరి: మండలంలోని పేద్దంపేట, చందనాపూర్, జల్లారం గ్రామాలలో ఎంపీడీవో శైలజారాణి సర్వేను పరిశీలించారు. బుధవారంపేటలో మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క, ఆదివారంపేటలో మాజీ జెడ్పీటీసీ మైదం బారతి సర్వేలో పాల్గొన్నారు. సర్వేలో డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞంబట్ల మానస, ఎంపీవో ఉమేశ్ పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంతోపాటు పెగడపల్లి, గంగారం గ్రామాల్లో అధికారులు సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఎంపీడీవో రామ్మోహనాచారి, ఎంపీవో గోవర్ధన్ పాల్గొన్నారు.

అన్నదాతల సంక్షేమమే ధ్యేయం



జూలపల్లి: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

జూలపల్లి: అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా, ప్రతీ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు కోరారు. మండలంలోని వెంకట్రావుపల్లెలో ధూళికట్ట సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. జూలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గండు సంజీవ్, మాజీ సర్పంచ్ శ్యాంసుందర్‌రావు, రవీందర్, డైరెక్టర్లు ఉన్నారు.

రైతుల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

ఎలిగేడు: పంటకు మద్దతు ధర చెల్లించి, రైతుల ఆర్థికాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే విజమరమణారావు అన్నారు. మండలంలోని బుర్హాన్‌మియాపేట, సుల్తాన్‌పూర్, లాలపల్లి, శివపల్లి గ్రామాల్లో శనివారం రాత్రి సహకార సంఘం, ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. సింగిల్‌విండో చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎం సుధాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దుగ్యాల సంతోష్‌రావు, పెద్ది కుమార్, అర్జనపల్లి వెంకటేశ్వర్‌రావు, భూర్ల వెంకట సత్యం, కోరుకంటి వెంకటేశ్వర్‌రావు, కొండయ్య, లక్ష్మారెడ్డి, వెంకట్‌రెడ్డి, పర్శరాములు పాల్గొన్నారు.

పోలీసుల విస్తృత తనిఖీ



తనిఖీ చేస్తున్న పోలీసులు

గోదావరిఖని: నేరస్తుల ఆచూకీ కోసం గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు ఫింగర్ ప్రింట్ డివైజ్ ద్వారా అనుమానితులను తనిఖీ చేశారు. స్థానిక ప్రధాన చౌరస్తా, విఠల్‌నగర్, ఇందిరానగర్, ఇల్లెందు గెస్ట్ హౌస్ ఏరియాలో సుమారు 100మంది వరకు తనిఖీలు చేశారు. వన్‌టౌన్ రెండో సీఐ రవీందర్, ఎస్సై రమేశ్, పోలీసులు పాల్గొన్నారు.

ఓదెలలో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం



కొలనూర్‌లో రోడ్డు విస్తరణ పనులు

ఓదెల: మండలంలోని ఓదెల, కొలనూర్ గ్రామాల్లో రోడ్ల విస్తరణ పనులు ప్రారంభించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు ప్రయాణికులు, గ్రామస్తుల సౌకర్యార్థం రోడ్ల విస్తరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కొన్నేళ్లుగా ఎదురుచూస్తున్న రోడ్ల విస్తరణ కార్యక్రమం ఎట్టకేలకు ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధతో సులువుగా మారింది. పెద్దపల్లి నుంచి ఓదెల వరకు బస్సుసౌకర్యం మెరుగవుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

11న బీఆర్‌ఎస్ నిరసన దీక్ష

గోదావరిఖని: బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో 11న ఉదయం 10గంటలకు నిరసన దీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని గోదావరిఖని, ఎన్టీపీసీలోని చిరు వ్యాపారస్తులకు ప్రత్యామ్నాయం చూపించిన తర్వాతే షాపులు తొలగించాలని, షాపులు తొలగించిన వారికి పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు పాల్గొని చిరువ్యాపారస్తులకు అండగా ఉండాలన్నారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

కమాన్‌పూర్: మండంలోని గుండారం, రొంపికుంట, నాగారం, జూలపల్లి, గొల్లపల్లె, పెంచికల్‌పేటలో కమాన్‌పూర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను శనివారం పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు ప్రారంభించారు. డైరెక్టర్లు వైనాల రాజు, మూర్తి, అడ్వాల చంద్రయ్య, మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు, మాజీ ఎంపీటీసీ శంకరయ్య, సీఈవో సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

ధాన్యం కేంద్రాలు ప్రారంభం

ముత్తారం: మండలంలోని పలు గ్రామాల్లో 10 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆ సంఘం చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, మాజీ జెడ్పీటీసీ చొప్పరి సదానందం ప్రారంభించారు. సంఘం సీఈవో ప్రసాద్, వైస్ చైర్మన్ కొమురయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, డైరెక్టర్లు రాజయ్య, గోపాల్‌రావు, వీరేందర్ పాల్గొన్నారు.

'వివేకానంద' విద్యార్థుల విజ్ఞానయాత్ర

సుల్తానాబాద్: పట్టణంలోని పూసాల వివేకానంద పాఠశాల విద్యార్థులు విహారయాత్రలో భాగంగా రామప్పను సందర్శించారు. ఉపాధ్యాయులు శనివారం రామప్ప సందర్శనతోపాటు వాటి చరిత్రను విద్యార్థులకు వివరించారు. విహారయాత్రలతో విజ్ఞానం లభిస్తుందని పాఠశాల డైరెక్టర్ రవీందర్ కరస్పాండెంట్ సుజాత అన్నారు.

సంక్షిప్త వార్తలు

• అఖిలభారత యాదవ మహాసభ పట్టణ అధ్యక్షుడిగా శ్రీనివాస్

పెద్దపల్లిరూరల్: అఖిల భారత యాదవ మహాసభ పట్టణ అధ్యక్షుడిగా పోసాని శ్రీనివాస్ యాదవ్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేందర్ తెలిపారు. శుక్రవారం శ్రీనివాస్‌కు నియామక పత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

• చికిత్స పొందుతూ యువకుడి మృతి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం తుర్కలమద్దికుంటకు చెందిన తాడవేని సంజీవ్ (28) హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడని ఎస్సై లక్ష్మణ్‌రావు తెలిపారు. నాలుగేళ్ల క్రితం సంజీవ్‌కు వివాహం కాగా మూడేళ్లుగా భార్య కాపురానికి రావడం లేదు. అప్పటి నుంచి మద్యానికి బానిసైన సంజీవ్ ఈనెల 2న క్రిమిసంహారక మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మరణించాడని తెలిపారు. మృతుడి తండ్రి ముత్యాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు చెప్పారు.

• రేషన్ బియ్యం పట్టివేత

మంథని: మంథని మండలం సిరిపురం సమీపంలోని గోదావరి వంతెన వద్ద 25 ప్లాస్టిక్ సంచుల్లో అనుమతి లేకుండా తరలిస్తున్న ప్రజా పంపిణీ బియ్యం పట్టుకున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు. మంథని నుంచి అక్రమంగా రేషన్ బియ్యం రవాణా జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు శనివారం సివిల్ సప్లై అధికారులతో కలిసి గోదావరి వంతెన వద్ద వాహనం తనిఖీ చేయగా ప్రజా పంపిణీ బియ్యం పట్టుబడినట్లు పేర్కొన్నారు. గోదావరిఖనిలోని అడ్డగుంటపల్లికి చెందిన మోను గుప్తకు చెందిన బియ్యంగా గుర్తించామని, వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

• రామాలయంలో గోపాష్టమి పూజలు

పాలకుర్తి: మండలంలోని ఈసాలతక్కళ్ళపల్లి గ్రామ శ్రీకోదండ రామాలయంలో శనివారం గోపాష్టమి పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆరుట్ల హరీశ్‌చార్యులు ఆధ్వర్యంలో ఆవులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

• బైక్ చోరీ

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని శాంతినగర్ ప్రాంతంలో శుక్రవారం హీరోహోండా బైక్‌ను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని స్థానికంగా నివాసం ఉంటున్న అశోక్‌కుమార్ తెలిపారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

• అపస్మారకస్థితిలో ఉన్న వ్యక్తి ఆసుపత్రికి తరలింపు

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలో మూడురోజులుగా పడి ఉన్న గుర్తు తెలియని వ్యక్తిని గమనించిన హెడ్‌కానిస్టేబుల్ ముత్యాల శంకర్ వెంటనే 108కి సమాచారం అందించి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అపస్మారకస్థితిలో ఉన్న వ్యక్తిని ఆసుపత్రికి తరలించిన హెడ్‌కానిస్టేబుల్‌ను స్థానికులు అభినందించారు.

• యువకుడి కళ్లు సజీవం

కోల్‌సిటీ: గోదావరిఖని పవర్‌హౌస్ కాలనీలో నివసించే ముల్కల నందకిషోర్(34) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. కాగా శనివారం మృతుని భార్య వైష్ణవి, కుటుంబ సభ్యులు నందకిశోర్ అంగీకారంతో మృతుని నేత్రాలను సదాశయ గోదావరిఖని కన్వీనర్ తాడబోయిన రాములు, అనుమాల లక్ష్మీనారాయణ, పట్టణ కార్యదర్శి బోళ్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఐబ్యాంక్ టెక్నీషియన్ సతీశ్ సహకారంతో దానం చేశారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి అభినందించారు.

• నాలా కబ్జా చేసిన నిర్మాణాలు కూల్చివేశారు

గోదావరిఖని: ప్రజల ఇల్లు మునగడంతోనే సిరి ఫంక్షన్ హాల్ నిర్మాణాలను మున్సిపల్ అధికారులు కూల్చివేశారని కాంగ్రెస్ నాయకులు పాతిపెల్లి ఎల్లయ్య అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలాను కబ్జా చేసిన సిరి ఫంక్షన్ హాల్‌కు మూడుసార్లు మున్సిపల్ అధికారులు నోటీసులు పంపించినా స్పందించలేదన్నారు. తన డివిజన్ ప్రజలకు నాలాను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావడం కోసమే అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారన్నారు.

• పురుగుమందుల వాడకంపై అవగాహన

జూలపల్లి: చేలల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టే టప్పుడు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డబ్ల్యూడబ్ల్యూఎఫ్ నవక్రాంతి ఇండియా ఉత్పత్తిదారుల సంస్థ ఫీల్డ్ ఆఫీసర్ చంద్రలీల సూచించారు. మండలంలోని తేలుకుంటలో బీసీఐ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సతీశ్ ఆధ్వర్యంలో ఏపీయూఎం మాధవి అవగాహన కల్పించారు.

• గోమాత చిత్రపటాలు అందజేత

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని మార్కండేయ కాలనీలో ఉన్న గోశాలలో హోమం, ప్రత్యేక పూజలను శ్రీధర్మశాస్త్ర ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ బండారి సూర్య దంపతులు నిర్వహించారు. వార్షికోత్సవంలో భాగంగా శనివారం ముగింపు సందర్భంగా పూజలకు హాజరైన భక్తులందరికీ గోమాత చిత్రపటాన్ని పూజారి లక్ష్మణశర్మ అందజేశారు. హాజరైన భక్తులకు అన్నదానం చేశారు. బండారి సూర్య, పూజారులు శ్రవణ్‌కుమార్, ముక్తేశ్వర శర్మ, ఆంజనేయశర్మ, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్ పాల్గొన్నారు.



జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్ మేడిపల్లి సెంటర్‌లోని ప్రధాన కాలువలో చెత్త పేరుకుపోయింది. గతంలో కురిసిన వర్షాల కారణంగా బ్రిడ్జికి కట్టిన ఇనుప కంచె కాలువలో పడిపోయింది. ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత సిబ్బంది కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

ఓసీపీ–1 ప్రాజెక్టు అధికారికి సన్మానం



సన్మానిస్తున్న చిందం మహేశ్

రామగిరి: ఆర్జీ–3 ఏరియా ఓసీపీ–1 ప్రాజెక్టు అధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన జె.రాజశేఖర్‌ను శనివారం సెంటినరీకాలనీలోని ప్రాజెక్టు కార్యాలయంలో పన్నూర్ మాజీ ఎంపీటీసీ చిందం మహేశ్ సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముస్త్యాల చిన్న శ్రీనివాస్, వీణ శ్రీధర్ పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా అందజేయాలి



వినతిపత్రం అందజేస్తున్న ఆకుల వెంకన్న

రామగిరి: ఏపీఏ గనిలోని ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు రూ.5వేల లాభాల వాటా అందజేయాలని శనివారం ఏపీఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లుకు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న వినతిపత్రం అందజేశారు. సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికులకు రూ.5వేల లాభాల వాటా ఇచ్చారని, ఏపీఏలో మాత్రం కాంట్రాక్టు కార్మికులను విస్మరించారని వినతిపత్రంలో పేర్కొన్నారు. వెంటనే ఏపీఏ కార్మికులకు లాభాల వాటా అందించాలని కోరారు. ఏపీఏ నాయకులు సమ్మయ్య, రాజు, రాజయ్య తదితరులు ఉన్నారు.

బోనస్ ఇప్పించడంలో యూనియన్లు విఫలం

పాలకుర్తి: బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారం కార్మికులకు దీపావళి బోనస్ ఇప్పించడంలో పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మిక సంఘాలు విఫలమయ్యాయని కేశోరాం కాంట్రాక్ట్ కార్మికసంఘం మాజీ అధ్యక్షుడు, డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య ఆరోపించారు. బసంత్‌నగర్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో కేశోరాం సిమెంట్ కంపెనీ కార్మికులకు కర్ణాటకలోని వాసవిదత్తా సిమెంట్ కార్మికులతో సమానంగా బోనస్ చెల్లించేవారని, ప్రస్తుతం వాసవిదత్తాలో కార్మికులకు రూ.52,800 చెల్లిస్తే కేశోరాం కార్మికులకు మాత్రం రూ.16,800 మాత్రమే చెల్లించారన్నారు. ఇది కచ్చితంగా యూనియన్ల వైఫల్యమేనని విమర్శించారు. ఇప్పటికైనా నాయకులు, అధికారులు సమన్వయంతో సమస్య పరిష్కరించాలని, లేనియెడల కార్మికుల పక్షాన తాము పోరాటం చేస్తామని తెలిపారు. నాయకులు తలారి శంకర్, వేల్పుల రాజ్‌కుమార్ బదావత్ శంకర్, బాలగోని కుమార్ గౌడ్, భూక్య రాజేశ్, సంపంగి కుమార్, షబ్బీర్‌పాషా, బడుగు మహేందర్, బాలునాయక్, రాజేశ్, సమ్మయ్య పాల్గొన్నారు.

తాగునీటి పైపులైన్‌కు మరమ్మతు



పైపులైన్ పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ–2ఏరియా సింగరేణి ద్వారా వచ్చే వాటర్ పైపులైన్ పగిలిపోవడంతో శనివారం పైపులైన్‌కు స్థానిక కాంగ్రెస్ నాయకులు మరమ్మతు చేయించారు. సింగరేణి ప్రభావిత ప్రాంతమైన హనుమాన్‌నగర్, సంతోష్‌నగర్ ఏరియాలకు సింగరేణి వారు అందిస్తున్న గోదావరి నది తాగునీరు 10 రోజుల నుంచి రావడం లేదు. దీంతో హనుమాన్ నగర్ ఏరియా మహిళలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకొని వెంటనే స్పందించిన కాలనీ కాంగ్రెస్ ఇన్‌చార్జి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ మారెల్లి రాజిరెడ్డి ఆర్జీ–2 సింగరేణి సివిల్ అధికారులతో మాట్లాడారు. పగిలిపోయిన పైపు తొలగించి దానిస్థానంలో కొత్త పైపును అమర్చారు. రాజిరెడ్డి మాట్లాడుతూ ఆదివారం నుంచి తాగునీరు వస్తుందని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు సాగంటి శంకర్, రాజు, రాములు ఉన్నారు.

మెలకువలతో విద్యాబోధన చేయాలి

జ్యోతినగర్: మెలకువలతో విద్యాబోధన చేస్తే విద్యార్థులు ఉన్నతంగా రాణిస్తారని ప్రముఖ ట్రైనర్స్ ఉమామహేశ్వరి, రమేశ్ అన్నారు. ఎన్టీపీసీ రామగుండం టెంపరరీ టౌన్‌షిప్‌లోని సచ్‌దేవ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో శనివారం వ్యక్తిత్వ వికాస శిక్షణలో భాగంగా టీచర్స్ కౌన్సెలింగ్ ఫండమెంటల్స్ ఆఫ్ క్లాస్‌రూమ్ మేనేజ్‌మెంట్‌పై శిక్షణ అందించారు. ప్రిన్సిపాల్ జ్ఞానచంద్, హెచ్ఎం ఆరంజ్యోతి పాల్గొన్నారు.

నేడు జ్యోతి కిరణాలు–2 పుస్తకావిష్కరణ

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం సంస్థ మాజీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం టెంపరరీ టౌన్‌షిప్ మిలీనియం హాలులో జ్యోతికిరణాలు–2 పుస్తకావిష్కరణ చేయనున్నట్లు అధ్యక్షుడు ఆకుల రాంకిషన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

గ్రంథాలయ చైర్మన్‌కు సన్మానం

రామగిరి: జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా నియమితులైన అంతటి అన్నయ్యగౌడ్‌ను శనివారం కాంగ్రెస్ మండల నాయకులు సన్మానించారు. సుల్తానాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి శాలువా కప్పి సన్మానించారు. పార్టీ మండల సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఆదివరాహస్వామి ఆలయంలో మాస కల్యాణం



కమాన్‌పూర్: మండల కేంద్రంలోని శ్రీఆదివరాహస్వామి ఆలయంలో స్వామివారి మాస కల్యాణం శనివారం నిర్వహించారు. కార్తీకమాసం శ్రావణ నక్షత్రాన్ని పురష్కరించుకొని స్వామివారి మాస కల్యాణం నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు.

నేడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

రామగిరి: మండలంలోని కల్వచర్లలో కొనుగోలు కేంద్రాన్ని కమాన్‌పూర్ పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు ఆదివారం ప్రారంభించనున్నట్లు పీఏసీఎస్ డైరెక్టర్ సత్యనారాయణ తెలిపారు.